## రామాలయానికి దారపనేని భూరి విరాళం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ సీతారామ సమేత దేవస్థానానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కుటుంబ పది లక్షల ఒక వెయ్యి నూటా పదహారు రూపాయలు బూరి విరాళం ను అందజేశారు. దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో సీతారాముల స్వామి దేవస్థానం ఏర్పాటుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలతో పాటు గ్రామస్తులు అందరూ సహాయ సహకారాలు అందించారని, ఆ సీతారాముల స్వామివారి కరుణ కటాక్షములు ఎల్లవేళలా గ్రామంపై ఉంటాయని దారపనేని తెలిపారు. దేవస్థాన కమిటీ సభ్యులు దారపనేని కుటుంబ సభ్యుల దాతృత్వానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరాంరెడ్డి పాల్గొన్నారు.

# విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

## సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కనిగిరి : కొండెపి వైఎస్సార్సీపీ ఇంచార్జి వరికూటి కుటుంబాన్ని పరామర్శించేందుకు సోమవారం వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఏం ..మదన్నా.. బాగున్నవా .. అంటూ పలకరించిన జగనన్న. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి అశోక్ బాబు తల్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

## రుద్రసముద్రంలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని రుద్ర సముద్రం గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన దేవాలయంలో సోమవారం పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఓర్వకంటి సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో 15 మంది పూజారుల బృందం వేద మంత్రాల నడుమ పోలేరమ్మ విగ్రహాన్ని నిలిపి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. గత మూడు రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు గ్రామస్తులు అన్నదానం చేశారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవంతో గ్రామంలో పండగ వాతావారణం నెలకొంది.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యాంగులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డిని సోమవారం వైఎస్ఆర్సీపి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ముసుము బాల చంద్రుడు గొంగటి కరుణయ్య మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## అభివృద్ధి పదంలో విద్యుత్ శాఖ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో విద్యుత్ శాఖ రైతులకు, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి పదంలో నడిపిస్తున్న విద్యుత్ ఏఈ జె భూరాజును విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో పదవి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు కేక్ కట్ చేసి సిబ్బంది అభినందనలు తెలిపారు. సిబ్బందితో ఏఈ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారంలో సిబ్బంది సహాయ సహకారాలు మరవలేమని అన్నారు. ఇలానే నిత్యం తమ సహకారంతో మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ సర్పంచుల సంఘం కన్వీనర్ ఓగులూరి రామాంజి లైన్ మాన్ ఆంజనేయులు, సోమ్లా నాయక్, మణికంఠ, అగ్రికల్చర్ కాంట్రాక్టర్ బాలాజీ, విజయ్, నాగరాజు, రవి పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలో స్పెషల్ ఆధార్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్నామని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఈశ్వరమ్మ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో స్పెషల్ ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. వాటిలో భాగంగా సోమవారం మండలంలోని కె.అగ్రహారం పంచాయితీలో ఆధార్ సెంటర్‌ను ఎంపీడీఓ ప్రారంభించారు. ఎంపీడీఓ ఆధార్ సెంటర్‌లోని సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. మండలంలోని స్పెషల్ ఆధార్ సెంటర్‌ను ఆధార్ అప్‌డేట్ చేయవలసినదిగా ఆమె కోరారు. ఎంపీడీఓ పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

### దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా రుణమాఫీ అమలు చేస్తున్న జగనన్నకు మనమందరం అండగా నిలవాలన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి మూడో విడత రుణమాఫీని ఈనెల 28న ప్రారంభించి విడతల వారీగా మహిళల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రుణాలు పొందిన మహిళలు ఆదాయ వృద్ధి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. దర్శి, తాళ్లూరు, తాలూరు ముండ్లమూరు మండలాలకు సంబంధించి, 3074 సంఘాలకు 24 కోట్ల 10 లక్షల రూపాయల రుణమాఫీ చెక్కును అందజేశారు. అదేవిధంగా బ్యాంకు లింక్ చేసే ద్వారా 8 కోట్ల 24 లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నెల 29న జరిగే జాబ్ మేళా కార్యక్రమంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లా స్థాయిలో జాబ్ మేళా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పరీక్షలు అంటే భయం విడనాడి ప్రశాంత వాతావరణంలో చదువుతూ పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా చదవగలిగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. సీఎం చిత్ర పటానికి మహిళా సంఘాలతో పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ మేడికొండ జయంతి, దర్శి నియోజకవర్గ సర్పంచుల సంఘం కన్వీనర్ ఓ గులూరు రామాంజి, దర్శి ఏఎంసీ చైర్మన్ వై వి సుబ్బయ్య, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు. తాళ్లూరు సచివాలయ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి. తాళ్లూరు జడ్పీటీసి మారం వెంకటరెడ్డి. వైసీపీ మండల యువ నాయకులు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి, ముళ్ళమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## వరికూటి అశోక్‌బాబుకు సీఎం పరామర్శ

విశాలాంధ్ర-టంగుటూరు : కొండపి నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కుటుంబ సభ్యులను ముఖ్యంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. అశోక్ బాబు తల్లి కోటమ్మ శనివారం మరణిం చారు. స్వగ్రామం టంగుటూరు మండలం కారు మంచిలో సోమవారం ప్రజల సందర్శనార్థం భౌతికకాయం ఉంచారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సోమవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడి కోటమ్మ గురించి అడిగి తెలుసుకు న్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి ఓదార్చారు. ముఖ్య మంత్రితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్, కరణం బలరామ కృష్ణమూర్తి, కె.నాగార్జునరెడ్డి, టీజేఆర్ సుధాకర్ బాబు, అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైయస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. ముఖ్య మంత్రి పర్యటన దృష్ట్యా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఎస్పి మల్లిక గర్గ్, జాయింట్ కలెక్టర్ ఎం అభిషిక్త్‌కిషోర్, ఏఎస్‌పిలు, పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా ముఖ్యమంత్రి పర్యటన విజయ వంతమయ్యేలా కొన్ని గంటల వ్యవధిలోనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసిన అధికార, పోలీసు యంత్రాంగాన్ని వీరు అభినందించారు.

## మైనార్టీ యువత నైపుణ్యాభివృద్ధి చర్యలపై ఎంపీ మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో మైనారిటీ తెగల యువత నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "సీఖో ఔర్ కామో స్కీం" "నేర్చుకోండి సంపాదించండి పథకం" కింద లబ్దిదారులు, 75 శాతం అభ్యర్థుల నియామక లక్ష్య సాధన గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీని వాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రి స్మృతి ఇరానీ సమాధానం ఇస్తూ దేశంలో 6 ప్రకటిత మైనారిటీ తెగల 14-15 సంవత్సరాల యువతకు ఆధునిక సాంప్రదాయ నైపుణ్యాల అభివృద్ధి కల్పనకు ప్రభుత్వం "సీఖో ఔర్ కామో స్కీం" / "నేర్చుకోండి సంపాదించండి పథకం" ప్రవేశపెట్టినదని, యువత అర్హత, ప్రస్తుత ఆర్థిక పోకడ మరియు మార్కెట్ స్థితిని బట్టి నైపుణ్యాలు నేర్పబడునని, దీని వలన యువత తగిన వృత్తి సంపాదించడం లేక స్వయం ఉపాధి పొందడం జరుగునని మొత్తం కేటాయింపులో 33 శాతం మహిళలకు కేటాయించబడిందని మరియు జాబితాలోని ఏజెన్సీలు ఈ ప్రాజెక్టును అమలుపరుస్తాయని తెలిపారు. ఈ పథకం ఆరంభం నుండి 4.68 లక్షల లబ్దిదారులకు శిక్షణ ఇవ్వ బడిందని, అందులో 2.28 లక్షల మంది వివిధ రంగాలలో నియమించ బడ్డారని, సాధించిన లక్షాలు నిర్ధారణ మీదటే చివర విడత నిధులు ఏజన్సీలకు ఇవ్వబడునని తెలిపారు. ప్రస్తుతం సీఖో ఔర్ కామో స్కీం ను "ప్రధాన్ మంత్రి విరసత్ కా సంవర్ధన్" సమగ్ర పథకంగా మార్చబడిందని, దీని క్రింద మైనారిటీల నైపుణ్యాల అభివృద్ధి, వ్యవస్థాపకత, మహిళల నాయకత్వం మరియు బడి మానిన పిల్లలకు విద్య కల్పించడంపై దృష్టి కేంద్రీకరించబడునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కంభం : ప్రకాశం జిల్లా కంభం మండల కో ఆప్షన్ మెంబర్ సలీం ఆధ్వర్యంలో సోమవారం కంభం పట్టణంలోని స్థానిక పాత రాయలసీమ బ్యాంక్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచి నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలి

### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరావు

విశాలాంధ్ర-ఒంగోలు : గత ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 32 లక్షల జగనన్న కాలనీ ఇవ్వడం జరిగినది కాలనీలకు 1,80,000 ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ ఈ నగదు జగనన్న కాలనీ నిర్మాణానికి ఏమాత్రం సరిపోదని 5 లక్షల రూపాయలు నగదుతో పాటు ఉచితముగా ఇనుము ఇసుక సిమెంటు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఒంగోలు వార్డు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు ఎం విజయ జిపి రామారావు పి ప్రభాకర్ తదితరులు మెమోరాండం జరిగినది.

## రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ మహిళా నాయుకులు షైక్ అరిఫా నివాసంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తీమణి దామచర్ల నాగ సత్యలత చేతుల మీదగా పేద మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా దామచర్ల నాగ సత్యలత మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ముస్లిం సమాజం పై వివక్షత చూపుతోంది,పవిత్ర రంజాన్ మాసం లో పేదలకు ఇచ్చే రంజాన్ తోఫా ను రద్దు చేసి నాడు ముస్లిం ల పక్షపాతినని చెప్పి గద్దెను ఎక్కిన జగన్ రెడ్డి నేడు అదే ముస్లిం సమాజన్ని విస్మరిస్తున్నారు.మరలా ముస్లిం సమాజ అభివృద్ధి కోసం, వారిని చైతన్యపరచడం కోసం తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని మహిళలుకు సూచించారు. షైక్ అరిఫా, రావుల పద్మజ, నిడమానూరి పావని, పసుపులేటి సునీత, అల్ల వెంకట రత్నం, కే కుసుమ కుమారి,పెద్దిశెట్టి వరలక్ష్మి, సాక్షి వెంకట సుజాత,గంగవరపు పద్మ, కొక్కిలిగడ్డ లక్ష్మి పాల్గొన్నారు.

## 'స్పందన'లో అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని డీఆర్ఓ ఆర్ శ్రీలత స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో డయల్ యువర్ కలెక్టర్ స్పందన కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదుల, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను నిర్ధిష్ట గడువులోపు సహేతు కంగా పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీ పరిష్కరించే విధంగా అధికారులు దృష్టి సారించాలని డీఆర్ఓ చెప్పారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులో డీఆర్ఓ మాట్లాడారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు ఉన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే పార్టీకి రాజీనామా చేస్తా

### టీడీపీ మండల అధ్యక్షులు మేకల వలరాజు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : తెలుగు దేశం సీనియర్ నాయకులు మన్నే రవీంద్రా తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తెలుగుదేశం పార్టీలో తనకు వున్న పదవికి రాజీనామా చేస్తా అని త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షుడు వలరాజ్ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో త్రిపురాంతకం నాయకులు విలేకరుల సమావేశం సోమ వారం నిర్వహించారు. తాను గణపవరం గ్రామంలో వైసిపి తరుపున డబ్బులు పంచాను అని రవీంద్రా చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని కొట్టివేశారు. తను డబ్బులు పంచినట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. త్రిపురాంతకం వున్న బాలాత్రిపుర సుందరి దేవి సాక్షిగా ప్రమాణం చేస్తానని అన్నారు. బీసీ కులానికి చెందిన తను అధ్యక్షునిగా వ్యవహరించడం తనకు ఇష్టం లేదని అన్నారు. తన సొంత బామర్ది అయిన మాజీ కన్వీనర్ సీతయ్యను కాదని తనకు పార్టీ బాధ్యతలు కట్టబెట్టడం వల్లనే ఇలా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని చలమయ్య, ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగు దేశానికి త్రిపురాంతకం మండలం కంచుకోట అన్నారు. ఎన్నో ఏళ్లుగా త్రిపురాంతకం మండలంలో అనేక యంపిటిసి స్థానాలు గెలిచామని తమ బామర్ది సీతయ్య మండల పార్టీ అధ్యక్షుడు అయినప్పుడు కనీసం ఒక్క ఒక స్థానం కూడా కైవసం చేసుకోలేక పోయామని గుర్తు చేశారు. ఇప్పుడు తాను వ్యతిరేకిస్తున్న నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్ బాబు కూడా తాను తెచ్చిన అభ్యర్థే అని గుర్తు చేశారు. తన వునికిని ఎక్కడ కోల్పోతుంది అనే భావనతో అందరినీ విభేదిస్తున్నారని అన్నారు. ఇప్పుడు తన వెంట వున్న నాయకులు ఈమధ్య ఏమ్మెల్సి ఎన్నికల సమయంలో ఎక్కడికి వెల్లరాని ప్రశ్నించారు. పైన రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో వుండాలని వై పాలెంలో వైసిపి రావాలని కోరుకునే వ్యక్తి మన్నే రవీంద్ర అని యద్దేవా చేశారు. ఎరిక్షన్‌బాబు ప్రజలలో కలిసిపోవడం ఇష్టం లేక, తన వునికి కోల్పోతుంది అని ఇలా నియోజక వర్గంలో చిచ్చు పెడుతున్నారు అని వారు అన్నారు. తాము చేసిన తప్పులు, రవీంద్రా వర్గ సభ్యులు చేసిన తప్పులు త్వరలో అధిష్టానం దృష్టికి వెళ్లి తేల్చుకుందాం అంటూ సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ కన్విన్నర్ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు పూట్ల వెంకటేశ్వర్లు, అల్లూరు రెడ్డి, నాగరాజు, సునీల్, బలనాసర్, వెంకట నారాయణ మరికొందరు తెలుగు దేశం నాయకులు ఉన్నారు.

## సామాజిక తనిఖీతో జవాబుదారీతనం

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీ ద్వారా జవాబుదారీ తను పెరుగుతుందని డ్వామా పీడీ శీనారెడ్డి సూచించారు. ఉపాధి హామీ పథకం కింద 2021-22 ఏడాదికి గాను గ్రామాల్లో చేపట్టిన పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనారెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో జరిగిన పనులపై ప్రతి ఏడాది ఆడిట్ గ్రామసభలు నిర్వహించి ఆయన నివేదిక ఆధారంగా ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. మొక్కల పెంపకంపై దృష్టి సారించి విస్తృతంగా మొక్కలు పెంచాలన్నారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వలసలను నివారించి గ్రామాల్లోనే కూలీలకు పనులు కల్పించి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు ఉపాధి హామీ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు కూలీలకు వంద రోజులు పనులు కల్పించడంతోపాటు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో గ్రావెల్, సిసి రోడ్లు నిర్మించుకు నేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ఉపాధి పథకం నిధులతో మరింతగా గ్రామాలను అభివ ృద్ధి చేసుకోవచ్చన్నారు. అధికారులు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి ఉపాధి లక్ష్యాలను అధిగమించాలన్నారు. అనంతరం గ్రామాలు వారిగా గ్రామసభలో జరిగిన తనిఖీ నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏవివి కుమారి, ఏపీవో ధనుం జయ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన కందుల పాదయాత్ర

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం టిడిపి ఇన్చార్జ్ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్రరెండవ రోజు ఉత్సాహంగా సాగింది. సోమవారం అంబాపురం బోడపాడు వాగుమడుగు బురదపాలెం చింతకుంట్ల గ్రామంలో సాగింది. ఆ గ్రామాల టిడిపి శ్రేణులు కందులకు ఎదురేయి సాదరంగా స్వాగతం పలికారు. ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ప్రాజెక్టు మార్కాపురం జిల్లా విషయంలో నియోజకవర్గ ప్రజలను వైసీపీ పాలకులు నిండా ముంచారని 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. వైపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నారాయణరెడ్డి అన్న గతంలో కూడా పాదయాత్ర చేపట్టి వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెల్ సాధించారని గుర్తు చేశారు. ఎండలు సైతం లెక్కచేయకుండా పాదయాత్రకు జనం నీరాజ్యం పలుకుతున్నారని రానున్నఎన్నికల్లో నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. యాత్రలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - శింగరాయకొండ : పాతశింగరాయకొండ అయ్యప్పనగర్ స్మశానవాటిక వెనుకవైపు ఉన్న పశువుల నీటికుంటలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానిక పోలీసులు సోమవారం గుర్తించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన దశలో లభించింది. వాస్తవానికి శరీరం కుళ్ళిపోయి ముఖం ఆనవాళ్ళు లభిస్తాయి. కానీ ఈమృతదేహానికి దుస్తులు కూడా బాగా ఉండగా ముఖం మాత్రం పూర్తిగా పాడయిపోయి, కేవలం పుర్రెమాత్రం కనిపించడం మిస్టరీగా మారింది. అయితే ఈమృతదేహం పరిస్థితి గమనిస్తే అనేక అనుమానాలు వెలుగు చూసే అవకాశాలు కనిపి స్తున్నాయి. ముఖం మాత్రమే గుర్తుపట్టకుండా పోవడమే కాకుండా జుట్టు కూడా లేకుండా కేవలం పుర్రెమాత్రమే కనిపిస్తుండటం విశేషం. శరీరంపై కొన్ని పచ్చబొట్లు మాత్రం గుర్తించారు. కుడిచేతి మీద అమ్మ అనే పచ్చబొట్టు, త్రిశూలం ఢమరుకం, సన్నీ, ఎడమచేతివైపు అన్నా చెల్లి ఎస్ఆర్ అనే ఇంగ్లీషు అక్షరాల పచ్చబొట్లు ఉన్నాయి. బిస్కెట్ కలర్ చొక్కా, నేవీ బ్లూ కలర్ ప్యాంట్ సదరు వ్యక్తి ధరించి ఉన్నాడు. ఎస్ఐ ఫిరోజాఫాతిమా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## ఎమ్మెల్యేకి ఘన సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌ని సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ రామణ మహాలక్ష్మి వైఎస్ఆర్సిపి నాయకులు జెడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటిసి రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్ జార్జ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు తాతపూడి దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మండల సచివాలయ కన్వీనర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, దాదా సోమయ్య, బిసి సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సీ సెల్‌అధ్యక్షులు గోన జేమ్స్ పాల్గొని ఆయనను ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించి సన్మానించారు.

## అల్లినగరంలో చలివేంద్రం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ ఫాన్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉన్నంత పాఠశాల నందు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రంను ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ ఫాన్స్ యూత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన దద్దాల



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నెల్లూరు జిల్లాకు చెందిన సబేరుమిసా బేగం అనే మహిళకి రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే ఆమె క్యాన్సర్ నుండి కోలు కోవడానికి కనిగిరి నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమంతునిపాడు మండలానికి చెందిన జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోమవారం అతని మంచి హృదయంతో సబేరుమిసా బేగం అనే మహిళ కుటుంబానికి దద్దాల చారిటబుల్ ట్రస్ట్ తరఫున 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. దద్దాల నారాయణ మాట్లాడుతూ క్యాన్సర్‌తో బాధపడుతున్న బేగం అనే మహిళ ఆ భగవంతుడు దయవల్ల త్వరగా కోలు కోవాలని జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ కోరారు. అలానే ఆమెకు ఇంకా సహాయం చేసే మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలన్నారు.

## జడ్పీటీసీ దద్దాల నారాయణకు సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణానికి చెందిన ఒకటో వార్డు యూత్ ఫోర్స్ సోమవారం గార్లపేట రోడ్డులోని వైయస్సార్ విగ్రహం వద్ద హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ మర్యాదపూర్వకంగా కలసి వారికి పూలదండ వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. దద్దాల నారాయణ మాట్లాడుతూ మీలాంటి యూత్ ఫోర్స్ వైసీపీ పార్టీలో కష్టపడి పని చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.అలానే ఇంకా చాలా కష్టపడి రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని హను మంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నిగారి మహేష్,ఇండ్ల హరేంద్ర, బ్రహ్మయ్య యాదవ్, బాలు, వాసు, ఆరిఫ్, రాజశేఖర్,వంశీ, కాంత్, అంకాలు, చందు,పవన్, మనోజ్, చిన్న, వాసు, కేసి, సునీల్, షబ్బీర్, శంకర్, చిన్ని, అశోక్, సాయిరాం, నాని, సిండికేట్ మెంబర్స్ పాల్గొన్నారు.

## పేదలకు వరం వైఎస్ఆర్ బీమా

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గానికి వైఎస్ఆర్ బీమా పథకం వరం లాంటిదని వైసీపీ యువజన మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్‌లు అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో కొండూరి కాంతారావు మృతి చెందారు. కాంతారావు ప్రార్థివ దేహానికి సాయి కిరణ్ నివాళులర్పించారు. వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను సాయికిరణ్ చేతుల మీదుగా మృతుడు భార్య కొండూరి గౌతమికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్న కుమార్, వార్డు మెంబర్ జయమ్మ, పోలు బాలురెడ్డి, ఓగూరి ఏడుకొండలు, పోలు మల్లికార్జునరెడ్డి, అబ్బారెడ్డి రత్నం, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, మానవ రవి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలు అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి పొదుపు స్వయంసహాయక పొదుపు సంఘాల అభివృద్ధికి విడుదల చేసిన జగనన్న ఆసరా పథకముతో మహిళల అభివృద్ధి చెందాలని, వెలుగు ఏపీఎం దర్శనం పోలయ్య తెలిపారు. సోమవారం స్థానిక వైయస్సార్ ఐకెపి వెలుగు కార్యాలయంలో ఏపీఎం డి.పోలయ్య మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన స్వయం సహాయక సంఘాలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్‌రెడ్డి మూడవ విడత జగనన్న ఆసరా విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. పెద్దదోర్నాల మండలంలోమహిళల అభివృద్ధికి 573 గ్రూపులకుగాను, 5649 పొదుపు మహిళలకు, 3 కోట్ల 10 లక్షల 4 వేల 914 రూపాయలు నిధులు విడుదలైనట్లు తెలిపారు. ఈ నిధులను ఈనెల 31వ తేదీన ఎర్రగొండ పాలెం నియోజక వర్గంలోని ఐదు మండలాలను కలిపి ఎర్రగొండపాలెం కేంద్రంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు వెలుగుఏపీఎం దర్శనం పోలయ్య తెలిపారు.

## అగ్నిమాపక పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రభుత్వం పాఠశాలల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఆలో చనలతో పంపిణీ చేశారని సోమవారం మండల విద్యాశాఖ అధికారి శామ్యూల్ జాన్ మాట్లాడుతూ మండలంలోని 12 ప్రాథమిక పాఠశాలలకు 4 ప్రాథమికోన్నత పాఠశాలలకు,2 జిల్లా పరిషత్ పాఠశాలలకు,1 కేజీబివి ,2 ఆశ్రమ పాఠ శాలలు మొత్తం 21 పాఠశాలలకు గాను 30 అగ్నిమాపక పరికరాలు వచ్చాయని తెలియజేశారు.

## అక్క చెల్లెమ్మల అభివృద్ధి జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-వెలిగండ్ల : అక్క చెల్లెమ్మలు వారి కుటుంబాలను అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన ఎమ్మెల్యే చేతుల మీదుగా అక్క చెల్లెమ్మలకు అందజేశారు. ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం అక్కచెల్లెమ్మలను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల ముందుం టుందని అందులో భాగంగా వెలిగండ్ల మండలానికి 522 గ్రూపులుగాను 4 కోట్ల 22 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతు ందని ఈ కార్యక్రమాన్ని అధికారులు దగ్గరుండి పూర్తి చేస్తారని అన్నారు. సంక్షేమ పథకాలను అందించాలన్న పేదలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలన్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం జడ్పిటిసి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో జరిగిన అనర్థాలపై ఎమ్మెల్యేను ఎంపీటీసీ భర్త బ్రహ్మయ్య నిలదీశారు. పార్టీ శ్రేణులకు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్లే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని అన్నారు. జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి, కటిక కార్పొరేషన్ చైర్మన్ దాదా లక్ష్మి కుమారి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవా సహాయం, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు మండల సచివాలయ కన్వీనర్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యం, వెలిగండ్ల సర్పంచ్ సురేష్ బాబు జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, బిసి సెల్ అధ్య క్షులు యేలిక రమణయ్య, ఎస్సిసెల్ అధ్యక్షులు గోన జేమ్స్, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, గిద్ద బ్రహ్మయ్య, దాదా సోమయ్య, హుస్సేన్ పురం ఎంపిటిసి జనార్ధన్ రెడ్డి, వైయస్సార్ యూత్ అధ్యక్షులు తాతపూడి నాని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా నోరు మెదపరా?

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాలాంధ్ర-ఒంగోలు : పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్ పట్టీపట్టనట్లు ఉండటం, అడ్డుకోక పోవడం దుర్మార్గమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు నిర్ణయాన్ని విరమించుకోవాలని ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదింపు నిర్ణయాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎత్తు తగ్గిస్తే విద్యుత్ ఉత్పత్తికి అవరోధం ఏర్పడ టమే గాక నీటి నిలువలు సామర్థ్యం తగ్గిపోయి ప్రకాశం, రాయల సీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, పి.వి.ఆర్. చాదరి, జిల్లా నాయకులు పి.ప్రభాకర్, యం. రమేష్ బాబు, జి.పి. రామారావులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్. రామకృష్ణ, నల్లూరి మురళి, యం. విజయ, పి.గోపి, ముత్తని అంజయ్య, ఆర్.కరుణానిది, కొత్తకోట వెంకటేశ్వర్లు, యు.ప్రకాశరావు, జి.బాలకోటయ్య, లక్ష్మి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిరపలో ప్రత్యేక యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : అకాల వర్షాలకు మిరప పంటలో కోసిన కాయలను జాగ్రత్త పరచడానికి ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటిం చాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరు, కొత్తపాలెం గ్రామాలలో సోమవారం ఆయన క్షేత్ర పర్యటన సందర్భంగా మిరప పంట కల్లాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి 4 సంవత్సరాలకు ఒక పర్యాయం మార్చి చివర రోజుల్లో వాతావరణ పరిస్థితుల మార్పుల వల్ల వర్షాలు కురుస్తుంటా యని ఇలాంటి పరిస్థితుల్లో వాతావరణ పరిస్థితులను అనుసరించి మిరప పంటలో కోసిన కాయలను జాగ్రత్త పంచు కోవాలని ఆయన తెలిపారు. కోసిన కాయలలో తాలు కాయాలను పక్కకు వేరి ఉంచాలని, మంచి కాయలను ఒక చోట చేర్చి రంగు మారకుండా, సిలింద్రాలు చేరకుండా సాఫ్ లేక ఎంట్రకాల్ 5 గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసి పట్టల పై ఉంచి ఎండలో ఆరబెట్టాలని ఆయన తెలిపారు. నాణ్యమైన మిరప పంటకు మంచి గిరాకీ, మంచి రేటు ఉందని దీనిని తెలుసుకొని రైతులు పంటను రక్షించుకోవాలని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

## వీడ్కోలు వేడుక వీడని మధుర జ్ఞాపకంగా

విశాలాంధ్ర-కంభం : పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక వీడని మధుర జ్ఞాపకమై నిలిచింది. స్థానిక బాలికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఫేర్వెల్ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ పలకరింపులు ఆటోగ్రాఫులు, ఫోటోగ్రాఫులు స్వీయచిత్రాలతో వేదిక వసంతగీతమై అలరించింది. బాలికలు క్రొత్త క్రొత్త దుస్తులు ధరించి, క్రొంగొత్త ఆశయాలతో చిరునవ్వులు విరబూస్తూ చిందులేసి అలరించారు. వినుత్న వేషధారణలతో నృత్యాలు, ఏకపాత్రాభినయాలతో అందరినీ ఆకట్టు కున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.అమూల్య మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలనీ, బాలికా విద్య కుటుంబ సంక్షేమంతో బాటు దేశాభివృద్ధికి బాసటగా నిలుస్తుందని అన్నారు. విద్యతో బాటు క్రీడా, కళా రంగాలలో నైపుణ్యాలను సాధించడం ద్వారా మహిళా సాధికారతకు సోపానాలుగా నిలవాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నీలోఫర్, సిఆర్పీ.శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది తరగతి విద్యార్థులకు చేయూత

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల గంగా హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు సోమవారం తళ్ళపు రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. తళ్లపురెడ్డి ఫౌండేషన్ వ్యవ స్థాపకులు టి.ప్రశాంత్‌రెడ్డి సౌజన్యంతో కో వ్యవ స్థాపకులు టి.శివశంకర్‌రెడ్డి ,పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఎం.మధు బాబు, డైరెక్టర్ రావులపల్లి లక్ష్మీ నారాయణ తదితరులు దాదాపు 50 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ఉపకరించే అట్టలు, స్కేళ్ళు, పెన్సిల్లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. దీనితోపాటు మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామానికి చెందిన తండ్రి చనిపోయిన విద్యార్థులైన చైతన్య, చరణ్ కుమార్ లకు సంబంధించిన పాఠశాల చదువుకు సంబంధించిన ఫీజును కూడా చెల్లించి, వారి విద్యాభి వృద్ధికి సహకారం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## గిరిజన సహజ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ అంబటివీరారెడ్డి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద సోమవారం గిరిజన సహజ ఉత్పత్తుల విక్రయకేంద్రాన్ని సిండికేట్ బ్యాంక్ మేనేజర్ రాములు నాయక్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ ఏవి పుల్లారావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మెస్ హోటళ్లను బట్టు సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అటవీ నుండి సేకరించిన. ఫల సాయా లతో గిరిజన సహకార సంస్థ ఉత్పత్తి చేసిన వస్తువులను ఈ విక్రయకేంద్రం ద్వారా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని నాణ్యమైన వస్తువులలో సరసమైన ధరలతో వినియోగ దారులు కొనుగోలు చేసుకోవచ్చని వారు తెలిపారు. ఎర్రగొండ పాలెం నియోజకవర్గ త్రిసభ్య కమిటీ మాజీ సభ్యుడు అంబటి వీరారెడ్డి, టిఎన్‌టిసి రాష్ట్రకార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, దేసు నాగేంద్రబాబు, దొడ్డ శేషాద్రి, ఈదుర మల్లయ్య, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, జడి లక్ష్మయ్య, జంగిలి పిచ్చయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త బొగ్గరపు రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్‌తోనే ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలోని డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల వద్ద ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాలతో నే ప్రజలు ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయని వైద్యాధికారి బి.మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శంకరాపురం గ్రామంలో సోమవారం ఫ్యామిలీ ఫిజిషన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందిం చాలనే లక్ష్యంతో 104 వాహనం ద్వారా పెద్దపెద్ద అనుభవం ఉన్న డాక్టర్లచే వైద్య సేవలు నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామీణ ప్రాంతంలో నీ ప్రజలు ఈ వైద్య శిబిరాలకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకువెళ్లాలన్నారు. ఈ శిబిరంలో 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్కే హుస్సేన్ బి, హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే యం యం సుభాని, సిహెచ్‌ఓ కోడూరి శశి, ఏఎన్ఎం ప్రియదర్శిని, డీఈవో వెంకట ప్రసాద్, ఆషాలు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా రావిపాడు రోడ్ సెంటర్

విశాలాంధ్ర-కంభం : ప్రకాశం జిల్లా కంభం పట్టణంలోని అమరావతి టు అనంతపూర్ హైవే స్థానిక రావిపాడు రోడ్డు సెంటర్ ప్రమాదాలకు నిలయంగా మారుతోంది అనడంలో అతిశయోక్తి లేదు. దీనికి ప్రధాన కారణం హైవేలను దుకాణాదారులు ఆక్రమించడమే. దీనిని పర్యవేక్షిం చాల్సిన సంబంధిత అధికారులు ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏదో మీడియా లోనో లేదా వార్త పత్రికలలో వచ్చినప్పుడు మాత్రమే హడావుడి చేసి రోడ్డు పైకి వచ్చిన వాటిని తొలగిస్తారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. మీరు గమనిస్తే రావిపాడు రోడ్డు లో రోడ్డు అసలు కనిపించదు, ఆటోలు, పండ్ల బండ్లు, బైకులు, జూస్ బండ్లు మాత్రమే మనకు దర్శనమిస్తున్నప్పుడు ఇక ప్రమాదాలు ఎందుకు జరుగవు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి హైవే పైకి ఆక్రమించిన దుకాణాదారులపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## నారాయణ స్వామి ఆదాయం రూ.1,51,495

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణ స్వామి ఆదివారం ఆదాయం రూ.1,51,495 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు. టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.52,040, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.16,260, అన్నదానంకు విరాళం ద్వారా రూ.66,979 ఇతర విరాళాల ద్వారా రూ.16,216 మొత్తం 1,51,495 వచ్చాయని వీటిలో నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలం చిన్న నాగంపల్లి గ్రామానికి చెందిన పుట్టా ధనుంజయ భార్య పుల్లమ్మ రూ.20,116, సీఎస్‌పురం మండలం శీలంవారిపల్లి గ్రామానికి చెందిన ఇరగని చలపతిరావు కుమారుడు నారాయణ 15,116 రూపాయలు ఇచ్చినట్లు ఈఓ నారా యణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, మాజీ ట్రస్ట్‌బోర్డు మెంబర్ మధుసూదన్, పాలపర్తి నారాయణరావు, ఇరగని చలపతిరావు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని తంగరాలపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ సెక్రటరీ కె.చిన్నాపాల్ పార్టీ నాయకులు చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. చిన్న పాల్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలును, సేవ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని జనసేన పార్టీ అభివృద్ధిలో భాగంగా ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ సేవ స్ఫూర్తితో, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు ఆధ్వర్యంలో తంగిరాలపల్లి గ్రామంలో గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తాంగిరాల పల్లి గ్రామ జనసేన నాయకులు రమేష్, యోహాన్, దావీదు, రాజారావు, అశోక్, బొరయ్య, ఆవులయ్య, జగన్, విజయ్,నియోజవర్గ నాయకులు సందీప్, జెడ్డా రాజు, పాపయ్య, సతీష్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, శేషగిరి, శ్రీనివాస్,సాయిరాం పాల్గొన్నారు.

## పాఠశాలలో మంచి నీటి బోరును ప్రారంభించిన సర్పంచి

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని బద్వీడు పంచాయతీలోని ప్రగల్లపాడు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో తాగునీటి బోరు సర్పంచి కంచర్ల సుబ్బయ్య గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ ఆదిముల సురేష్ ఆధ్వర్యంలో నాడు నేడులో భాగంగా పేస్2 కింద తాగునీటి బోరు విద్యార్థులు ఏర్పాటు చేయడం జరిగిం దని, బోరుకు సహకరించిన మంత్రికి మా గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గురు మూర్తి, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర -చీమకుర్తి : వైయస్సార్ ఆసరా పథకం శనివారం విడుదల చేయడంతో పొదుపు సంఘాల అక్కా చెల్లమ్మల ఆనందంతో జరుపుతున్న సంబరాల్లో భాగంగా రెండవ రోజు మెప్మా సంఘాల మహిళలచే చీమకుర్తి పట్టణంలో బైక్ ర్యాలీ జరిగింది. మహిళా కౌన్సిలర్లు జండా ఊపిరి ర్యాలీని ప్రారంభించారు. చీమకుర్తి మెప్మా కార్యాలయం నుండి బివిఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరియు సుబ్బారెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ప్లే కార్డులు పట్టుకొని పట్టణంలో ర్యాలీ కొనసాగింది. ఈకార్యక్రమంలో మెప్మా సిబ్బంది కె.రూపా లక్ష్మి, ఆలూరి చిరంజీవి, మెప్మా ఆర్పీలు చావబత్తిన సులోచన రాణి, పూనాటి ధనలక్ష్మి, గుర్రపుసాల విజయ, కోలాటి అరుణ, రాయపూడి అనిత, దొంతు వెంకటరమణమ్మ, అత్యల తిరుపతమ్మ, దుడ్డు ఆశాదేవి, మహమ్మద్ సాబీర బేగం, భూమా వెంకట భార్గవి, విన్నకోట కనకదుర్గ, తస్నీరు లావణ్య, యాసారపు శారద, కోగంటి మాధవి, అనుముల శ్రీదేవి, గంగిరెడ్డి మంగమ్మ, తిరువీధులకు కృష్ణవేణి, పాలపర్తి శివ కుమారి, పెద్దిశెట్టి పద్మావతి, సమైక్య ఓబిలు పాల్గొన్నారు.

## జీజీహెచ్, వైద్య కళాశాల ప్రాంగణాల్లో సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) మరియు మెడికల్ కాలేజీ ప్రాంగణాల్లో డ్రైనేజ్ వ్యవస్థ, తాగు నీటి వ్యవస్థలకు సంబంధించిన ఉన్న సమస్యలను అధ్యయనం చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని సూపరెండెంట్ వెల్లడిం చారు. ఉన్నతాధితాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సొమవారం ఒంగోలు కార్పోరేషన్ అధికారులు జిజిహెచ్, మెడికల్ కాలేజీల ప్రాంగణా లను పరిశీలించారు. కార్పోరేషన్ ఎఇ కె మాల్యాద్రి, డిఇ పద్మజతో పాటు కార్పోరేషన్ అధికారులు డ్రైనేజ్ వ్యవస్థను అసాంతం పరిశీలించారు. మెయిన్ డ్రైన్, అంతర్గత డ్రైన్లు, ఎస్‌టీపి ట్యాంకుల పనితీరును జిజిహెచ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాన డ్రైన్లు చాలా మేరకు మూసుకు పోయి ఉండటాన్ని వీరు గమనించారు. శానిటేషన్ సిబ్బంది వారికి డ్రైనేజీ సమస్యలను దగ్గరుండి వివరించారు. మెడికల్ స్టూడెంట్స్ హాస్టల్స్, వద్ద ఉన్న సమస్యలను వీరు పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, సమస్యలను అధ్యయనం చేసి పూర్తి స్థాయి మరమ్మతులకు అవసరమైన నివేదకను తయారు చేసి పంపిస్తామని, ఈ మేరకు నిధులు విడుదల అయ్యే అవకాశాలున్నాయని సూపరెండెంట్ డా భగవాన్ నాయక్ తెలిపారు. శానిటేషన్ కాంట్రక్టర్ సిబ్బంది డ్రైనేజీ వ్యవస్థ తీరు తెన్నులను అధికారుల బృందానికి వివరించారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇందుకు సంబంధించిని ఎస్టిమేషన్‌ను తయారు చెయ్యాలని కార్పోరేషన్ అధికారులు నిర్ణయించారు.

## కంటి ఆపరేషన్‌కు 150 మంది తరలింపు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆదివారం మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి మరియు శంకర గుంటూరు కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి ఆపరేషన్ అవసరమున్న వారిని సోమవారం మూడు బస్సులలో 150 మందికి పైగా గుంటూరుకు తరలించారు. కంటి ఆపరేషన్ అవసరమున్న వారిని గుంటూరుకు పంపేందుకు వైసిపి నాయకులు రమణారెడ్డి స్వయంగా దగ్గరుండి మరి బస్సులలో వారిని ఆపరేషన్‌కు పంపారు. ఆపరేషన్ అనంతరం రోగులను తిరిగి సురక్షితంగా గిద్దలూరుకు చేర్చడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కామూరి రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయస్థాయి ఆటల పోటీలకు నారాయణ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-చీమకుర్తి : ఆంధ్రప్రదేశ్ డాడ్జి బాల్ పోటీలకు చీమకుర్తిలోని నారా యణ స్కూల్ విద్యార్థులు ఎంపికైనారు. ఏప్రియల్ 27వతేది నుండిమే నెల 1వతేది వరకు చండీగఢ్ రాష్ట్రంలో జాతీయస్థాయి పోటీలకు నారాయణ స్కూల్ విద్యార్థులు ఆర్. బాలాజీ రాజు (బాలుర విభాగం) ఎం. సౌమ్య, పి. సువర్చలాదేవి, డి.లహరి, ఎం. మహిత,పి. రేఖా తనూజ లు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వై. రామకృష్ణ విద్యార్థుల్ని ఉద్దేశించి విద్యతో పాటు క్రీడలలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న టువంటి వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. సుబ్బారావు పాల్గొన్నారు.